నేటి ఫోకస్ న్యూస్

అను నిత్యం...ప్రజా పక్షం...

తెలుగు డిజిటల్ దినపత్రిక

తెలంగాణ జిల్లాలు

ఆదివారం 07, ఏప్రిల్ 2024 | పేజీలు: 04




# కంటోన్మెంట్ నియోజకవర్గ కాంగ్రెస్ అభ్యర్థిగా శ్రీ గణేశ్‌ను నియమించిన అధిష్ఠానం..

- జనగర్జన సభకు భారీగా తరలిన కాంగ్రెస్ శ్రేణులు
- ఏఐసీసీ, టీపీసీసీకి శ్రీ గణేష్ కృతజ్ఞతలు
- సభకు వెళ్లే బస్సులకు జెండా ఊపి ప్రారంభించిన శ్రీ గణేష్

2లో..

# బీఆర్ఎస్ మళ్లీ టీఆర్ఎస్‌గా మార్పు

## ట్యాపింగ్ కేసులో ఇరికించే కుట్ర..

### మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు

**పాలకుర్తి, (నేటి ఫోకస్‌న్యూస్)-ఏప్రిల్ 06:**

టిఆర్ఎస్ పార్టీ అదే.. బీఆర్ఎస్ పార్టీ నుంచి మళ్లీ పోటీ చేస్తా..పార్టీ పేరును మళ్ళీ టిఆర్ఎస్‌గా మార్చాలని చూస్తున్నాం.. అదే టిఆర్ఎస్ పార్టీ నుంచి వచ్చే ఎన్నికల్లో పోటీ చేస్తానంటూ మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు పార్టీ మార్చడం పై వ్యాఖ్యానించారు. శనివారం పాలకుర్తి నియోజకవర్గం కేంద్రం లో చేపట్టిన రైతు దీక్ష లో మాజీ మంత్రి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎర్రబెల్లి మాట్లాడుతూ పార్టీ పేరును తిరిగి టిఆర్ఎస్ గా మార్చేందుకు ప్రయత్నిస్తున్నామని మాటల మిగతా 2లో..



# ఆ ఊళ్లో ఓవైపు పగలే వీధిలైట్ల వెలుగులు..

# మరోవైపు 2నెలలుగా చీకట్లో మగ్గుతున్న గుమ్మాలు



2వ పేజీలో..

# కంటోన్మెంట్ నియోజకవర్గ కాంగ్రెస్ అభ్యర్థిగా శ్రీ గణేష్‌ను నియమించిన అధిష్టానం..



**ఫోకస్ న్యూస్, సికింద్రాబాద్ కంటోన్మెంట్:** కంటోన్మెంట్ నియోజకవర్గం అభివృద్ధికి కృషి చేస్తూ ప్రజలకు అంకితభావంతో పనిచేస్తూ, కాంగ్రెస్ పార్టీ అధిష్టానానికి కృతజ్ఞతా భావంతో ఉంటానని, కంటోన్మెంట్ నియోజకవర్గం కాంగ్రెస్ అభ్యర్థిగా తనను అధిష్టాన వర్గం ప్రకటించినందుకు, ఎఐసిసి, టిపిసిసి నేతలకు శ్రీ గణేష్ కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ... కంటోన్మెంట్ నియోజకవర్గ అభివృద్ధి తన లక్ష్యం అంటూ, పేద ప్రజలకు సేవ చేసే అవకాశం కల్పించాలని కోరారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి మల్కాజిగిరి పార్లమెంట్ అభ్యర్థిగా గతంలో పనిచేసే ఉండటంతో ఆయనకు సంపూర్ణంగా పూర్తిగా అవగాహన ఉందని, దీంతో నియోజకవర్గం అభివృద్ధికి ముఖ్యమంత్రి సహకరిస్తారని ఆయన తెలిపారు. కంటోన్మెంట్ పార్లమెంట్ నియోజకవర్గ ఇన్చార్జి మైనంపల్లి హనుమంతరావు గారు,వెన్నెల గద్దర్ గారు కాంగ్రెస్ పార్టీ కుటుంబ సభ్యులకు ఆయన కృతజ్ఞతలు వ్యక్తం చేశారు. ఈ ఒకసారి 30వేల మెజార్టీతో గెలిచి, ముఖ్యమంత్రికి గిఫ్టుగా ఇవ్వాలని ప్రజలను కోరారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నేతలు బలవంత్ రెడ్డి, గజ్వేల్ భరత్, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## ఆ ఊళ్లో ఓవైపు పట్ట పగలు వీధి లైట్లు.. మరోవైపు 2నెలలుగా చీకట్లో వీధి గుమ్మాలు

**పెద్దవంగర (నేటి ఫోకస్ న్యూస్) ఏప్రిల్ 06:** మండలంలోని బొమ్మకల్లు గ్రామంలో పట్టపగలు అయిన వీధిలైట్లు నిండుగా వెలుగుతున్నాయి వాటిని అదుపులో పెట్టే వారే లేకుండా పోయింది. ఆ గ్రామంలో అక్కడ పట్ట పగలు అయిన వీధిలైట్లు వెలుగుతుండగా, హరిజన కాలనీలో మాత్రం వీధిలైట్లకు కాలనీ నోచుకోలేక పోతుంది. దాదాపుగా రెండు నెలలు దాటిన ఆ కాలనీలో చిమ్మ చీకటిలో గడుపుతున్న హరిజన కాలనీ వాసులు. ఎన్నిసార్లు గ్రామీణ అధికారులకు విన్నవించుకున్న, ఎన్ని సార్లు మొర పెట్టుకున్న పట్టించుకునే నాధుడే లేకుండాపోయింది ఆ గ్రామలో. పూర్తిగా గ్రామ పంచాయితీ అధికారి,రాష్ట్ర ప్రభుత్వం నియమించిన ప్రత్యేక అధికారి పాలనలో ఈ విధమైన పొరపాట్లు జరుగుతున్నాయని, గ్రామంలోని ప్రజలు మాట్లాడుకుంటున్నారు. గ్రామంలో ప్రత్యేక అధికారి పాలనలో ప్రజల సమస్యలను ఒంటెద్దు పోకటలో ఉందని, కొంతమంది రాజకీయ నాయకుల కనుసందాలలో అధికారులు పనులు నడిపిస్తూ ఉంటున్నారని, పూర్తిగా గ్రామంలో గ్రామీణ పంచాయతీ పరిపాలన సమానంగా లేకుండా పోయిందని ప్రత్యేక అధికారి ద్వారా గ్రామంలో పనులు ఏమి జరగట్లేదని ఆ గ్రామంలోని ప్రజలు అక్కడక్కడ మాట్లాడుకుంటున్నారు. బీసీ కాలనీలో వీధిలైట్లు పట్టపగలు వెలుగుతుండగా వాటిని అరికట్టే నాధుడే లేకుండా,ఎస్సీ కాలనీలో ఎన్ని రోజులైనా వీధిలైట్లు వెలగపోవడంతో కాలనీ ప్రజలంతా చీకటిని చూసి ఏమిటిది? ఎవరిని అడగాలి? ఇంకా ఎన్ని రోజులు ఈ వీధి దీపాలు లేని జీవితాలు అని, కాలని మొత్తం చిమ్మ చీకటిలో ఉంటే ఏదైనా ప్రమాదం జరిగితే, మా సామాన్యుల బ్రతుకులు ఎలా అని కాలని వసూలు బయబ్రాంతులకు గురవుతున్నారు. గ్రామంలో అక్కడక్కడ త్రాగునీటి సమస్యలు కూడా ఉన్నాయని మహిళలంతా బోరుమంటున్నారు. ఇది కేవలం అధికారుల నిర్లక్ష్యమే అని గ్రామంలోని ప్రజలంతా అధికారులపై గొప్పుమంటున్నారు. గ్రామపంచాయతీ పరిపాలనలో గ్రామంలోని ప్రజల సమస్యలను పట్టించుకోకుండా వాటి గురించి అధికారులు ఆలోచించడమే మానేసి, వస్తున్నాము,పోతున్నాము అని గ్రామంలోకి వచ్చి వెళ్తున్నారు. ఇప్పటికైనా పై అధికారులు స్పందించి గ్రామ అధికారులపై చర్యలు తీసుకోవాలని, గ్రామంలో వేసవి కాల సమయాన త్రాగునీటి కొరత లేకుండా చేసి, గ్రామంలో చీకట్లో ఉన్న ఎస్సీ కాలనీ ప్రాంతాన్ని గుర్తించి వీధిలైట్లు వెంటనే వేయించాలని అక్కడి ప్రజలు కోరుకుంటున్నారు.



# బీఆర్ఎస్ మళ్ళీ టీఆర్ఎస్‌గా మార్పు

(మొదటి పేజీ తరువాయి..)

సందర్భంలో చెప్పారు. దీంతో అక్కడ ఉన్న పార్టీ కార్యకర్తలు కూడా అదే ఒరిజినల్ అంటూ వ్యాఖ్యానించారు. మంత్రి మాటలకు మద్దతు ప్రకటించారు. ఈ సందర్భంగా ఎర్రబెల్లి మాట్లాడుతూ 40 ఏళ్ల నా రాజకీయ జీవితంలో నేను ఎలాంటి తప్పు చేయలేదని అన్నారు. నన్ను జైలుకు పంపియాలని కాంగ్రెస్ నాయకులు ప్రయత్నిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఫోన్ టాపింగ్ కేసులో నన్ను ఇరికించేందుకు కుట్ర చేస్తున్నారని ఆరోపించారు. గతంలో నేను ప్రజా సమస్యల పైన పోరాటం చేసి జైలుకుపోయిన, ఇప్పుడు మరోసారి సమస్యలపై పోరాడుతుంటే జైలుకు పంపించేందుకు కుట్ర చేస్తున్నారన్నారు. మళ్లీ ఎన్నికల్లో ఇక్కడి నుంచి పోరాటం చేస్తా... నాపై ఇటు పోతారు... అటు పోతారు అంటూ పార్టీ మారుతారని ప్రచారాన్ని మీరు నమ్మకూడదని కోరారు. మీరు అధైర్యపడకూడదని కార్యకర్తలకు భరోసా ఇచ్చే ప్రయత్నం చేశారు. కరువుతో రైతులు గోస పడుతున్నారని వివరించారు. పంటలు ఎండిపోయి ఇబ్బంది పడుతున్నారని చెప్పారు గతంలో తమ ప్రభుత్వ సహాయం లో నీళ్లు తెచ్చినం, కరెంటు తెచ్చినం, రైతుల వెంబడి ఉన్నామన్నారు. ఇప్పటికైనా రైతులను కాపాడుకుందాం... ఇప్పుడు రైతుల పరిస్థితి చూస్తే ఏడుపొస్తుందన్నారు. మన దగ్గర పంటలు ఎండిపోలేదని అబద్ధ ప్రచారం చేస్తున్నారని వేల ఎకరాలు ఎండిపోతే మూడు నాలుగు గుంటల్లో ఎండిపోయినట్లు చెబుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఒక్కటి కాదు వందల బోర్లు వేసినా రైతులకు నీళ్లు రావడం లేదని, రైతుల కాడ మోసం చేయొద్దని విన్నవించారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు ముఖ్య నాయకులు కార్యకర్తలు రైతులు, ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

# మూఢనమ్మకాల కూకటివేళ్లను పెకలిద్దాం! రండి! కదలండి!

మూఢనమ్మకాలపై అతివిశ్వాసాన్ని కల్పించే నయవంచకుల భరతం పట్టడంలో రక్షణవ్యవస్థ, నిఘా వ్యవస్థలతోపాటు మేధోసమాజం కూడా జాగరూకులై , ఉద్యమస్ఫూర్తితో కదలితేనే,నవ సమాజానికి నాందిని పలుకగలుగుతాం. అనాదిగా వేళ్ళుపోసుకొన్న అనాచార వ్యవస్థ ఇంకా ఇన్నేళ్ల మన స్వేచ్ఛా భారతంలో కొనసాగటం. ఈ మానవ సమాజాన్ని పట్టిపీడిస్తున్న అతి ప్రధాన సమస్య. అంతకంటే ఓ జఠిలసమస్య కూడానూ. ఈ మూఢాచార, అతి మూఢవిశ్వాస వ్యవస్థ వేళ్ళూనుకోవడం ద్వారా అది ఆసాంతం మన జాతి మూలాలను శపిస్తోంది,శాసిస్తోంది. మానవ బలహీనతలను సొమ్ము చేసుకునేక్రమంలో తమకున్న అపరవాక్చాతుర్యంతో, కనుకట్టు విద్యలతో అభూతకల్పనలతో,ఏవో అతీతశక్తులున్నాయని అభివర్ణించి, వక్రీకరించి, తమ నేర్పరితన్నాన్ని ప్రదర్శిస్తూ కాలం వెళ్లదీస్తున్న ఘరానా మోసగాళ్ళు, నఖిలీ బాబాలు రోజు రోజుకీ పుట్టగొడుగుల్లా పుట్టుకొస్తున్నారన్నది వాస్తవమే కదా!

ఈ నిర్మూళనా కార్యక్రమంలో రక్షణశాఖ, నిఘావ్యవస్థ తమ శక్తి యుక్తులను ప్రదర్శించినప్పటికిని, మేథోసమాజం కూడా తమవంతు బాధ్యతను నిర్వర్తించకపోతే సమీప భవిష్యత్తులో సభ్య సమాజం తలదించుకునే పరిస్థితి రాకమానదు. ఆధునిక విజ్ఞాన ప్రపంచంగా వెలుగొందుతున్నట్లుగా శాస్త్రీయ దృక్పథాన్ని మానవీయకోణంలో ప్రచారం చేసినట్లుగా ఆర్భాటాలెన్ని జరిగినా,ఇంకా భారీ స్థాయిలో మోసపోతున్న జనం కోకొల్లలే. భారతీయ మేథో సమాజమంతా సుసంఘటితమై, సహేతుకమైన,హేతువాద దృక్పథాన్ని మానవ జీవన పరిణామక్రమంలో జోడించి నూతన మార్పుదిశగా తమ శక్తియుక్తులను ధారపోసేదిశగా యుద్ధప్రాతిపదికన అవగాహన కల్పిస్తే తప్ప,ఈ అణగారిన, మధ్యతరగతి వర్గాల బతుకుల్లో వెలుగులు నింపలేము. ఆ విశ్వాసాలను పెంచి పోషిస్తున్న కరడుగట్టిన కుహానా మేధావుల్లో సైతం కొంగొత్తమార్పుకు భీజం పడాలి. చితికిన బతుకులను మరింత కటికదారిద్ర్యం వైపు నడిపించే ఈ ఘరానా మోసాలను ఎప్పటికప్పుడు ఎండగట్టాలి.

ముఖ్యంగా పేద,మధ్యతరగతి వర్గాల్లోని కోట్లాది కుటుంబాలు ఈ మూఢవిశ్వాసాలను నమ్మి ఆర్థికంగా చతికిలబడిపోతున్న కారణంగా భావి భారత ఆర్థిక వ్యవస్థ గణనీయస్థాయిలో కుదేలవుతున్న సందర్భం మన కళ్ళ ముందున్న కఠోర సత్యం. ఆయా మూఢ విశ్వాసాల లోతుల్లోకి పోనుగాని,తమ సంకుచిత ధోరణికి తోడుగా, తమ వ్యక్తిగత అభివృద్ధే లక్ష్యంగా, పెనవేసుకున్న సోమరితనంతో కూడిన ఈ నయవంచకుల కీచకపర్వానికి తెరదించాల్సిన చారిత్రాత్మక సత్యం మన ముందున్న ఓ..తక్షణ కర్తవ్యం. ముఖ్యంగా ఇటీవలి కాలంలో చిన్నా చితక ఆశలను చూపి వారిని లొంగదీసుకుని చిన్న పిల్లలను తరచుగా తస్కరిస్తున్న నేపథ్యాన్ని పరిశీలిస్తే వాళ్లను బలి ఇవ్వడానికేనన్న ఓ.. దుష్టసంప్రదాయాల ప్రచారం జోరందుకోంది. ఇదొక మూడవిశ్వాసాలకు పరాకాష్టగా అభివర్ణించవచ్చు.

ఈ నయవంచనకు పాల్పడే దౌర్భాగ్యులను గుర్తించి శిక్షించడంలో రక్షణ వ్యవస్థ తమ విధులను నిర్వహిస్తున్నప్పటికిని, మోసానికి పాల్పడుతున్న వీళ్లే కొంతకాలం గ్యాప్ ఇచ్చి మళ్లీ కొనసాగింపు ప్రక్రియ వేగవంతం చేయటం,రక్షణ వ్యవస్థను కనులుగప్పడమనేది తరచూ ఈ మధ్యకాలంలో చూస్తున్న వార్తలనేకంగా వింటున్నాం. ఈ నయవంచకులంతా క్రూరాతి క్రూరంగా చిన్నపిల్లల శరీరంలోంచి అవయవాలను తొలగించి,సొమ్ము చేసుకుంటున్నట్లుగా జరుగుతున్న ప్రచారవైనాన్ని కూడా,ఇటీవల కాలంలో అశేష జనం ముఖ్యంగా పిన్న వయసున్న బాల బాలికలు భయం గుప్పెట్లో జీవనం సాగించటం మన కళ్ళ ఎదుట జరిగే ఓ..సజీవ సాక్ష్యం.

ఇదే విషయంపై అనేక కథనాల రూపంలో,నేడు అనేకానేక సామాజిక మాధ్యమాలలో వైరల్ అవుతున్న వైనం ఏమాత్రం తోసిపుచ్చలేని నిజమే కదా! ఈ నేపథ్యంలో వెనువెంటనే స్పందించిన,రక్షణవ్యవస్థ, నిఘావ్యవస్థలు అప్రమత్తమై అనేక రకాలుగా కఠిన చర్యలు తీసుకుంటున్నప్పటికిని పెచ్చు పెరిగిపోతున్న మానవ దౌర్జన్యాలు సభ్య సమాజాన్ని, మానవీయకోణాన్ని సైతం ఓ.. ప్రశ్నార్థకంగా మారుస్తున్నాయనటంలో ఎలాంటి సందేహమూ లేదు. సరైన అవగాహనతో కూడిన నిరంతర జాగరూకత, అప్రమత్తతలే దీనికి అంతిమ మరియు శాశ్వత పరిష్కారం కాగలదు. అప్పుడే కోడైకూస్తున్న ఈ సమస్యకు ఓ..చరమగీతం పాడగలం.



– పరాంకుశం రఘు నారాయణ
జాతీయ ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీత
తొర్రూరు, మహబూబాబాద్,
చరవాణి సంఖ్య: 9949749987

# ఓటు హక్కు పౌరులకు రాజ్యాంగం కల్పించిన వజ్రాయుధం

### జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్







**వనపర్తి ప్రతినిధి నేటి ఫోకస్ న్యూస్ :** ఓటు హక్కు అనేది ప్రజాస్వామ్యంలో పౌరులకు రాజ్యాంగం కల్పించిన వజ్రాయుధమని, దాన్ని ప్రతి ఒక్కరూ వినియోగించుకొని నవ సమాజ నిర్మాణానికి కృషి చేయాలని వనపర్తి జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్ పిలుపునిచ్చారు. ఎన్నికల కమిషన్ స్వీప్ కార్యక్రమంలో భాగంగా శనివారం ఉదయం ఓటు హక్కు వినియోగంపై ఓటర్లకు అవగాహన కల్పించేందుకు పాలిటెక్నిక్ కళాశాల మైదానం నుండి నిర్వహించిన 5కే రన్ కార్యక్రమానికి కలెక్టర్ జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఓటు హక్కు భారత రాజ్యాంగం పౌరులకు కల్పించిన హక్కు అని, ప్రతి ఒక్కరూ తమ అమూల్యమైన ఓటు హక్కును వినియోగించి, ప్రజాస్వామ్య బలోపేతానికి సహకరించాలని కోరారు. ఈ సందర్భంగా ఓటు హక్కుపై అవగాహన కల్పించేందుకు కలెక్టర్ ప్రత్యేకంగా రాయించిన పాట సీడీ నీ ఆవిష్కరించారు. 5 కే రన్ ర్యాలీ పాలిటెక్నిక్ కళాశాల నుండి ప్రారంభమై కొత్త బస్టాండ్ వద్ద యూ టర్న్ తీసుకొని అంబేద్కర్ కూడలి ద్వారా బాలుర పాఠశాల చేరుకుని ముగిసింది. 5కే రన్ ర్యాలీలో విద్యార్థులు, యువకులు ఉత్సాహంగా పాల్గొన్నారు. ఓటు ప్రాధాన్యత పై పాటలు, స్లోగన్ లు ప్రజలను ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ లోకల్ బాడీస్ సంచిత్ గంగ్వార్, అదనపు కలెక్టర్ రెవెన్యూ యం. నగేష్, స్వీప్ నోడల్ అధికారి రామ మహేశ్వర్, జిల్లా సంక్షేమ శాఖ అధికారిణి లక్ష్మీబాయి, ఏ. ఒ భాను ప్రకాష్, సాంఘిక సంక్షేమ శాఖ అధికారిణి నుషితా, ఇతర జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# ఉత్కంఠకు తెర!

### మునిసిపల్ చైర్మన్, వైస్ చైర్మన్ పదవులు ఏకగ్రీవం



**వనపర్తి ప్రతినిధి నేటి ఫోకస్ న్యూస్:** వనపర్తి మున్సిపాలిటీలో గత కొంతకాలంగా ఏర్పడిన చైర్మన్, వైస్ చైర్మన్ పదవుల గందరగోళానికి శనివారం తెరపడింది. బిఆర్ఎస్ నుంచి వలస వచ్చిన ఎనిమిది మంది కౌన్సిలర్లు ఇటీవల అధికార కాంగ్రెస్ పార్టీలో చేరారు. కాగా పూర్వపు కాంగ్రెస్ పార్టీకి చెందిన కౌన్సిలర్ బ్రహ్మం చారి చైర్మన్ పదవికి పోటీపడినప్పటికీ ఆయన ఆశలు అడియాసలయ్యాయి. నూతనంగా కాంగ్రెస్ లో చేరిన ఎనిమిది మంది కౌన్సిలర్లలో పుట్టపాక మహేష్ చైర్మన్ గా, పాకనాటి కృష్ణ ను వైస్ చైర్మన్ గా ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. మున్సిపల్ కార్యాలయంలో చైర్మన్, వైస్ చైర్మన్ ఎంపిక కార్యక్రమానికి ఆర్డిఓ పద్మావతి ఎన్నికల అధికారిగా వ్యవహరించారు. ఈ మేరకు 22 మంది కౌన్సిలర్లతోపాటు ఎమ్మెల్యే మెగా రెడ్డి పాలకవర్గానికి మద్దతు పలికి చైర్మన్, వైస్ చైర్మన్ ఎన్నుకున్నారు. అనంతరం ఆర్డీవో పద్మావతి వారి చేత ప్రమాణ స్వీకారం చేయించారు. ఎమ్మెల్యే మెగా రెడ్డి నూతన కార్యవర్గానికి శుభాకాంక్షలు తెలిపారు.

# జన జాతరకు వెళ్లిన గద్వాల నియోజకవర్గ కాంగ్రెస్ నేతలు





**ఉమ్మడి మహబూబ్నగర్ జిల్లా ప్రతినిధి (నేటి ఒక న్యూస్) చారకొండ వెంకటేష్ ఏప్రిల్ 6:** కాంగ్రెస్ ఆధ్వర్యంలో హైదరాబాద్ భాగ్యనగర్ అంచున తుక్కుగూడ లో జరగబోయే జన జాతర కాంగ్రెస్ భారీ బహిరంగ సభకు గద్వాల నియోజకవర్గం నుండి పార్టీ నేతలు, కార్యకర్తలు, ప్రజలు అధిక సంఖ్యలో శనివారం వెళ్లడం జరిగింది. బహిరంగ సభకు బయలుదేరిన నాయకులు చిన్న నరసింహులు, శంకర్, ప్రవీణ్, నరేష్, పరశురాముడు, బుజ్జి, నరసింహ లతో పాటు పార్టీ కార్యకర్తలు బయలుదేరి వెళ్లారు.

# చలో తుక్కుగూడ

### బహిరంగ సభకు భారీగా తరలి వెళ్ళిన కాంగ్రెస్ శ్రేణులు



**వనపర్తి ప్రతినిధి నేటి ఫోకస్ న్యూస్:** శనివారం తుక్కుగూడ లో జరిగిన కాంగ్రెస్ పార్టీ భారీ బహిరంగ సభకు వనపర్తి నియోజకవర్గం నుంచి కాంగ్రెస్ శ్రేణులు భారీగా తరలి వెళ్లారు. ఎమ్మెల్యే మెగా రెడ్డి ప్రతి గ్రామానికి వాహనాలను సమకూర్చడంతో నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున కదిలారు. నియోజకవర్గ మొత్తంగా సుమారు 350 కార్లు 200 తుఫాన్లు 70 బస్సుల్లో వెళ్లినట్లు తెలిసింది.

# తాగునీటి సమస్యపై క్షేత్రస్థాయి వాస్తవిక నివేదికలు ఇవ్వాలి

### జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్



**వనపర్తి ప్రతినిధి నేటి ఫోకస్ న్యూస్:** తాగు నీటి సమస్య పై క్షేత్రస్థాయిలో ఉన్న వాస్తవిక నివేదికలు ఇవ్వాలని లేని పక్షంలో చర్యలు తీసుకుంటామని జిల్లా కలెక్టర్ తేజస్ నంద లాల్ పవార్ అధికారులను ఆదేశించారు. శనివారం మధ్యాహ్నం కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్లో మిషన్ భగీరథ ఇంజనీర్లు, ఎంపీడీవో లు, ఎంపివో లతో గ్రామాల్లో తాగు నీటి సరఫరా పై సమీక్ష నిర్వహించారు. ప్రతి గ్రామంలో వాస్తవిక నీటి డిమాండు ఎంత ఉంది, మిషన్ భగీరథ ద్వారా ఎంత నీరు సరఫరా అవుతుంది, మిగిలిన నీరు సరఫరా ఏ విధంగా జరగుతుంది, నీటి సరఫరాలో ఉన్న ప్రస్తుత సమస్యలు ఎంటి, ప్రత్యామ్నాయ మార్గాలు ఏ విధంగా పరిష్కరించేందుకు ప్రణాళికలు చేసుకున్నారో నివేదికను సాయంత్రం లోగా ఇవ్వాల్సిందిగా ఆదేశించారు. నివేదిక వాస్తవికతతో ఉండాలని నివేదిక ఆధారంగా క్షేత్రస్థాయిలో పరిశీలన ఉంటుందని ఆదేశించారు. అదనపు కలెక్టర్ లోకల్ బాడీస్ సంచిత్ గంగ్వార్, మిషన్ భగీరథ ఈ.ఈ మేఘా రెడ్డి, ఎంపీడీవో లు, ఎంపీఓ లు తదితరులు పాల్గొన్నారు.




# బైక్ పైనుంచి పడి ఎంపీడీవోకు తీవ్ర గాయాలు



**పెద్దమందడి నేటి ఫోకస్ న్యూస్:** పెద్దమందడి ఎంపీడీవో సద్గుణ బైక్ పై నుంచి కింద పడి గాయాల పాలయ్యింది. విధి నిర్వహణలో భాగంగా శనివారం పంచాయతీ సెక్రటరీ సతీష్ బైక్ పై మద్దిగట్లలో ఉపాధి హామీ పనులను తనిఖీ చేసి తిరిగి తన కార్యాలయానికి వచ్చే క్రమంలో అడవి పంది బైక్ కు అకస్మాత్తుగా తగలడంతో వారు అక్కడికక్కడే కిందపడి తీవ్ర గాయాలయ్యాయి. వెంటనే పెద్దమందడి ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి తరలించి ప్రథమ చికిత్స అనంతరం మహబూబ్నగర్ ఆసుపత్రికి తరలించినట్లు ఎంపీవో శ్రీరామ్ రెడ్డి తెలిపారు. ప్రస్తుతం ఆమె ఆరోగ్య పరిస్థితి నిలకడగానే ఉన్నట్లు వైద్యులు తెలిపారని ఆయన చెప్పారు.

# జిల్లాలో ఆకస్మిక పర్యటన చేసిన, జిల్లా కలెక్టర్ అండ్ మెజిస్ట్రేట్ అద్వైత్ కుమార్ సింగ్



**మహబూబాబాద్ (నేటి ఫోకస్ న్యూస్)ఏప్రిల్ 06:** జిల్లా కలెక్టర్ అండ్ మెజిస్ట్రేట్ అద్వైత్ కుమార్ సింగ్ శనివారం కురవి మండల పరిధిలోనీ బలపాల, గజతండా,మహబూబాబాద్ పట్టణంలో, ప్రాథమిక ఆరోగ్య కేంద్రం, జిల్లా ప్రజా పరిషత్ హై స్కూల్, అంగన్వాడి కేంద్రాలు, సఖీ కేంద్రం, బాల సదనంల ఆకస్మికంగా తనిఖీ చేశారు. బలపాలలో జిల్లా పరిషత్ హైస్కూల్, అంగన్వాడి సెంటర్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని తనిఖీ చేసి హైస్కూల్లో పిల్లలకు అందిస్తున్న సౌకర్యాలు త్రాగునీరు, మరుగుదొడ్లు, క్లాస్ రూమ్ ల సుందరీకరణ చదువు గురించి ప్రిన్సిపల్ ను అడిగి తెలుసుకున్నారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలో ని ఐదు హెల్త్ సబ్ సెంటర్ల ద్వారా ప్రజలకు అందిస్తున్న ఆరోగ్య సేవల గురించి ఇన్ పేషెంట్లు, అవుట్ పేషెంట్లు, వివరాలను మెడికల్ ఆఫీసర్ డాక్టర్ స్రవంతినీ, అడిగి తెలుసుకున్నారు, వేసవికాలం దృశ్య ప్రతి సబ్ సెంటర్ల ద్వారా క్షేత్రస్థాయిలో ఆశా కార్యకర్తల వద్ద (ఓఆర్ఎస్) ప్యాకెట్లు కావలసిన మెడిసిన్ అందుబాటులో ఉంచుకోవాలని ఆదేశించారు. త్రాగునీరు సరఫరాకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా క్షేత్రస్థాయిలో అధికారులు ఏర్పాటు చేయాలని ఇప్పటికే రూపొందించిన త్రాగునీరు యాక్షన్ ప్లాన్ ప్రకారం చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.అంగన్వాడి కేంద్రాలలో గర్భిణిలు, బాలింతలు, పిల్లలకు అందిస్తున్న బలవర్ధకమైన ఆహారం గుడ్లు, పాలు, నూనె, బాలామృతం, పప్పులు సమయానికి అందించాలన్నారు. మహబూబాబాద్ పట్టణంలోని బాలసదనం, సఖి కేంద్రాలను తనిఖీ చేసి రికార్డులను, పరిసరాలను పరిశీలించారు. నిరాధారణకు గురైన తల్లిదండ్రులు లేని పిల్లలకు స్వేచ్ఛాయుత వాతావరణంలో చదువుకునేందుకు వారి సంరక్షణ చూసుకునే విధంగా కేంద్రాలు పనిచేయాలని వారికి ఎలాంటి ఇబ్బందులు లేకుండా ఆహ్లాదకరమైన వాతావరణం అందించాలని మెనూ ప్రకారం భోజనం అందించాలని వారి రక్షణ కోసం ప్రత్యేక చర్యలు తీసుకోవాలని సెంటర్ నిర్వాహకులను ఆదేశించారు. ఈ పర్యటనలో కలెక్టర్ వెంట కురవి తహసిల్దార్ యూ.సునీల్ రెడ్డి, ఎంపీడీవో వీరబాబు, మెడికల్ ఆఫీసర్ డాక్టర్ స్రవంతి, వసతి గృహాల నిర్వాహకులు డి.లక్ష్మి, సుగుణ మనీషా కళ్యాణి తదితరులు ఉన్నారు...







# శ్రీదేవి నల్లపోచమ్మ శ్రీ శివలింగేశ్వర స్వామి దేవాలయం 26వ హర్షికోత్సవ వేడుకలు





**ప్రత్యేక పూజ హెూమంలో పాల్గొన్న బోర్డు మాజీ ఉపాధ్యక్షుడు జంపన ప్రతాప్**

న్యూ బోయిన్ పల్లి చిన్న తోటలోని శ్రీదేవి నల్లపోచమ్మ శ్రీ శివలింగేశ్వర స్వామి దేవాలయ 26వ హర్షికోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకలు మూడు రోజులపాటు నిర్వహిస్తామాని ఆలయ కమిటీ సభ్యులు అశోక్, యాదవ రావు లు తెలిపారు. శనివారం నాడు రెండో రోజు శ్రీ లక్ష్మీనరసింహ సహిత మృత్యుంజయ హెూమం కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా బోర్డు మాజీ ఉపాధ్యక్షులు జంపన ప్రతాప్ హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించి, హెూమంలో పాల్గొన్నారు. ప్రత్యేక పూజలు చేసిన బోర్డు మాజీ ఉపాధ్యక్షులు జంపన ప్రతాప్ కు ఆలయ ప్రధాన అర్చకులు తీర్థప్రసాదాలు అందజేసి, ఆలయ కమిటీ సభ్యులు శాలువతో జంపన ప్రతాప్ ను సన్మానం చేశారు. మొదటిరోజు మహాగణపతి సహిత నవగ్రహ హెూమం నిర్వహించడం



జరిగిందని, మూడవరోజు ఆదివారం ఉదయం 8 గంటలకు మహా చండీ హెూమం, వివిధ ప్రత్యేక పూజలు ఉంటాయని, తదనంతరం అన్నప్రసాద కార్యక్రమాలు ఉంటాయని, ఆలయ కమిటీ సభ్యులు అశోక్, యాదవరావు లు తెలిపారు. ఈ కార్యక్రమంలో హరికృష్ణ, సిద్దు, జంపన్న రాజేష్, వరప్రసాద్, వెంకటేష్, నరేష్, పవన్, తదితరులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# శ్రీదేవి నల్ల పోచమ్మ దేవాలయంలో ప్రత్యేక పూజలు చేసిన జంపన రాకేష్

## ఆలయ కమిటీ, జేపీ యువసేన ఆధ్వర్యంలో ఘనంగా రాకేష్ జన్మదిన వేడుకలు



**ఫోకస్ న్యూస్, కంటోన్మెంట్:** శ్రీదేవి నల్ల పోచమ్మ శివలింగేశ్వర స్వామి దేవాలయ 26వ హర్షికోత్సవని పురస్కరించుకొని, జేపీ యువసేన సభ్యుడు జంపన రాకేష్ జన్మదిన వేడుకలను ఆలయ కమిటీ, జెపి యువసేన ఆధ్వర్యంలో ఘనంగా జన్మదిన వేడుకలను జరుపుకున్నారు. న్యూ బోయిన్ పల్లి చిన్నతోకటలోని శ్రీదేవి నల్ల పోచమ్మ శివలింగేశ్వర స్వామి దేవాలయంలో జంపన రాకేష్ ప్రత్యేక పూజలు చేశారు. ఆలయ కమిటీ సభ్యులు అశోక్, యాదవ్ రావు, జేపీ యువసేన సభ్యులు పవన్, వరప్రసాద్, నరేష్, సిద్ధూ లు శాలువాతో సత్కరించి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. తదనంతరం దేవాలయంలో 26వ వార్షికోత్సవ వేడుకల సందర్భంగా నిర్వహించిన హెూమంలో జంపన రాకేష్ పాల్గొన్నారు.



# ఓల్డ్ బోయిన్ పల్లి డివిజన్ నుండి వందలాదిగా జన గర్జన సభకు తరలిన కాంగ్రెస్ శ్రేణులు



**ఆరు గ్యారెంటీలను అమలు అయ్యే విధంగా చూస్తాం: దండుగుల యాదగిరి**

**ఫోకస్ న్యూస్, కంటోన్మెంట్ ఓల్డ్ బోయిన్ పల్లి:** కాంగ్రెస్ ప్రభుత్వం ప్రకటించిన ఆరు గ్యారెంటీలను ప్రతి పేదవారికి అందే విధంగా చూస్తామని, టిపిసిసి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి దండుగుల యాదగిరి తెలిపారు. ఓల్డ్ బోయిన్ పల్లి డివిజన్ నుండి వందలాదిగా కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తుక్కుగూడలో జరిగే జన గర్జన సభకు వెళ్లారు. ఈ కార్యక్రమంలో మేడ్చల్ జిల్లా కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి నాల్లోల్ల రాజేందర్, డివిజన్ అధ్యక్షుడు మల్లికార్జున్, ఎన్.ఎస్.యు.ఐ జిల్లా నాయకురాలు మనిషా, కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు అభిమానులు తదితరులు సభకు బయలుదేరారు.

